నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శేరిలింగంపల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11కేవీ ఎన్‌టీఆర్ నగర్ ఫీడర్ పరిధిలో.. సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు నల్లగండ్ల ఏఈ వెంకటనారాయణరెడ్డి తెలిపారు.

◆ ఎన్‌టీఆర్ నగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గోపన్‌పల్లి తండా, ఎన్‌టీఆర్‌నగర్, తాజ్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

చందానగర్‌లో..

చందానగర్: మాతృశ్రీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో సోమవారం విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.

◆ మాధవనగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మాతృశ్రీనగర్ కొంతభాగం, ఓల్డ్ మాతృశ్రీనగర్ ఆఫీస్ ఏరియా, ఎస్‌బీఐ బ్యాంక్ ఏరియాలో విద్యుత్ ఉండదన్నారు.

ఉచిత మెగా హెల్త్ క్యాంప్



శిబిరంలో బీపీ చెక్ చేసుకుంటున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: హోలిస్టిక్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్‌లోని గోల్డెన్ తులీప్‌లో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బీపీ, షుగర్, దంత వైద్యం, ఈసీజీ, ఈఎన్‌టీ తదితర పరీక్షలు ఉచితంగా చేశారు. కార్యక్రమంలో హోలిస్టిక్ హాస్పిటల్ చైర్మన్ రాంచందర్, గోల్డెన్ తులీప్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు రేవతి, ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం మనకు లభించిన గొప్ప వరం

మియాపూర్: ఎస్‌ఎంఆర్ వినయ్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకలకు ఏసీబీ మాజీ డీజీ పూర్ణచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం మన దేశ ప్రజలకు లభించిన గొప్ప వరం అని వ్యాఖ్యానించారు. అనంతరం క్రీడా విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంఆర్ వీసీ ప్రెసిడెంట్ కింగ్ జాన్సన్ కొయ్యడ, వీహెచ్ రామకృష్ణన్, హిమాన్షు, సురేష్, నవీన్ రెడ్డి, సతీష్, హిమ బిందు, మధుమిత, ప్రిన్సి జైన్, శివాంగి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో ఆదివారం మచిలీపట్నం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను నిర్వహించారు. దేశ విదేశాల నుంచి వచ్చిన మిత్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆలివ్ మిఠాయి వారు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



మియాపూర్: క్రీడలు మానసిక వికాసంతో పాటు శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని కాంగ్రెస్ పార్టీ మియాపూర్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ అన్నారు. బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించాలని కోరారు.

సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలకాపూర్ టౌన్‌షిప్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా ఓలం యాదగిరిని మరోసారి ఎన్నుకున్నారు. కార్యదర్శిగా దేవిశెట్టి శ్రీధర్, కోశాధికారిగా బుక్కా బ్రహ్మానందంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ అసోసియేషన్ తరఫున రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు. సేవాకార్యక్రమాలతోనే ప్రశాంతత చేకూరుతుందని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.







హెచ్‌సీయూలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో.. ఎమ్మెల్యే గాంధీ

రిపబ్లిక్.. రెపరెపలు



చందానగర్‌లో .. జెండా వందనం చేస్తున్న చేవెళ్ల ఎంపీ కొండావిశ్వేశ్వర్‌రెడ్డి

గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించుకున్నారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధి కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్లలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కూడళ్లు, వివిధ పార్టీల కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లు, యూనివర్సిటీలు, కాలనీలు, బస్తీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ,ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగులు ,సిబ్బంది పాల్గొన్నారు. – శేరిలింగంపల్లి జోన్ బృందం

వాడవాడలా జాతీయ జెండా ఆవిష్కరణ



చందానగర్‌లో.. కార్పొరేటర్ మంజులారెడ్డి తదితరులు



జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయంలో..



కొండాపూర్ డివిజన్‌లో.. కార్పొరేటర్ షేక్ హమీద్‌పటేల్



గౌలిదొడ్డిలో ..కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



మియాపూర్‌లో.. కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



విద్యాంజలి స్కూల్‌లో విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్



'ఎస్కీ'లో.. డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు, అధికారులు, సిబ్బంది



మాదాపూర్ డివిజన్‌లో.. కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్‌గౌడ్



ఉర్దూ విశ్వవిద్యాలయంలో.. వీసీ ప్రొ.సయ్యద్ ఐనుల్ హసన్



శేరిలింగంపల్లిలో.. బీజేపీ నాయకుడు రవికుమార్‌యాదవ్



గౌరవ వందనం స్వీకరిస్తున్న భెల్ ఈడీ కె.బి.రాజా



రామచంద్రాపురం జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలో..

'విలేజ్ ఇన్నోవేషన్ అవార్డ్స్-2025



గ్రామీణ ఆవిష్కర్తలను సన్మానించిన దృశ్యం

48 మంది గ్రామీణ ఆవిష్కర్తలకు సత్కారం

రాయదుర్గం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామీణ ఆవిష్కర్తలను ఘనంగా సత్కరించారు. ఈ మేరకు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని 24 జిల్లాల్లోని 44 గ్రామాలకు చెందిన 48 మంది ఆవిష్కర్తలను ఘనంగా సత్కరించారు. 2024 లో 'ఇంటింటా ఇన్నోవేటర్' పేరిట టీజీఐసీ ద్వారా గుర్తించబడిన ఆవిష్కర్తలు తమ స్థానిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనడమే కాకుండా తోటివారిని కూడా ఆవిష్కరణల దిశగా ప్రేరేపించిన వారికి అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా టీజీఐసీ తాత్కాలిక ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) మెరాజ్ ఫహీమ్ మాట్లాడుతూ 'విలేజ్ ఇన్నోవేషన్ అవార్డ్స్-2025 ద్వారా సమాజాన్ని ప్రగతి వైపు నడిపించే సామూహిక స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు .మొత్తం 48 మందిలో చిన్నారులతో బాటు సీనియర్ సిటిజన్లు, గృహిణులు ఉన్నారని పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రామేశ్వరంబండలో నాలుగు పథకాలు ప్రారంభం



లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే, అధికారులు

పటాన్‌చెరు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సాగుతోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండలో ఆదివారం ఏర్పాటు చేసిన గ్రామసభలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు అర్హులైన 218 లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు చేయూతను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీసీఓ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, తహసీల్దార్ రంగారావు, మండల పంచాయత్ అధికారి హరిశంకర్ గౌడ్, రామేశ్వరంబండ గ్రామ కార్యదర్శి జ్యోతి, ఇంద్రేశం గ్రామ కార్యదర్శి సుభాష్,మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న జగదీశ్వర్ గౌడ్

చందానగర్: శేరిలింగంపల్లి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని టుగెదర్‌మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌వాసులతో జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతవాసులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, ఇన్ఫర్మేషన్, ఏఐ రంగాలలో ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, సెక్రటరీ రాజు, ట్రెజరర్ వాసునాధ్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్‌లో రాణించాలి

మెదక్ ఎంపీ ఎం.రఘునందన్‌రావు



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎంపీ రఘునందన్‌రావు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): విద్యార్థులలో పోటీతత్వం వల్ల లక్ష్యాన్ని సాధిస్తారని మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం.రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెల్లాపూర్‌లో సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులు సైన్స్ రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్‌హుడ్ అధ్యక్షులు ఈశ్వర్‌గారి రమణ, సభ్యులు రవి రమణ, రవీందర్, సైన్స్ ఫెయిర్ కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు శంషాబాద్ రాజు, రాంబాబు పాల్గొన్నారు.

హెల్మెట్ల పంపిణీ



హెల్మెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు టౌన్: సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్‌లో ఆదివారం మేరా ఇండియా సోషల్ సర్వీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, డెలివరీ బాయ్స్‌కి హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి సంవత్సరం జరుగుతున్న ప్రమాదాల్లో 87 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల చనిపోతున్నారన్నారు. పటాన్‌చెరు సీఐ వినాయక్ రెడ్డి, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ లు బాలమణి, వెంకట్‌రెడ్డి, నాయకులు మేరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'మాతి ఫెస్ట్'



అపర్ణా సైబర్‌జోన్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లు

శేరిలింగంపల్లి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగండ్ల అపర్ణ సైబర్‌జోన్‌లో ఏర్పాటు చేసిన 'మాతి ఫెస్ట్' ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రాస్పరిటీ హోమ్స్ పర్యవేక్షణలో 24 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఖాదీ వస్త్రాలు, మిల్లెట్స్, మిల్లెట్స్‌తో తయారు చేసిన పిజ్జాలు, మీల్స్, లడ్డూలు, కోకోనట్ జ్యూస్, ఆవకాయ బిర్యానీ, గోంగూర పలావ్, ఇతర ఆహార పదార్థాలను కూడా అందుబాటులో ఉంచారు. 'ఔట్‌డోర్ క్లాస్‌రూమ్' పేరిట ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. సాంప్రదాయ ఆటలు ఆడారు.

రమణీయం.. నారాయణీయం



మాదాపూర్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శిల్పారామంలో ఆదివారం సంధ్యకార్తీక్ శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. తాండవ నృత్యకారి, జనుత శబ్దం, తాళిభారతి, ప్రహ్లాద పట్టాభిషేకం, కృష్ణం కలయసఖి, నారాయణీయం, దశావతారశబ్దం, క్లాసికల్ ఫ్యూషన్ అంశాలను ప్రదర్శించారు. కళాకారులు అవంతిక, వైష్ణవి, అకాంక్ష, నైనిక, మౌక్తిక, హర్షిక, ఇషిక, అద్వైత, రుషిక, సుధావిందు, అష్మిక, హృతిక, యుక్తిక, అనూహ్య ప్రదర్శించారు.

పరామర్శ



సుగుణను పరామర్శిస్తున్న సురవరం సుధాకర్‌రెడ్డి తదితరులు

చందానగర్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు శాఖమూరి సుగుణను ఆదివారం కొండాపూర్ సీఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో సురవరం సుధాకర్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పులు అవసరమన్నారు. కుల, వర్గ వివక్ష లేని సమాజం కావాలన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఏకమవ్వాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోశ్యభట్ల కల్పన, ఏఐటీయూసీ మాజీ జాతీయ కార్యదర్శి బివి విజయలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

మల్లన్న కల్యాణోత్సవం

మణికొండ: పుప్పాలగూడలోని మల్లన్న స్వామి కల్యాణోత్సవాన్ని గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న మల్లన్న కల్యాణోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం గ్రామస్తులు పెద్ద ఎత్తున గంపలు ఎత్తుకుని మల్లన్న స్వామి దేవాలయానికి చేరుకున్నారు. అక్కడే స్వామి వారికి బోనాలను సిద్ధం చేసుకున్నారు. మధ్యాహ్నం మల్లన్నభ్రమరాంబ అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆవరణలో ప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం అగ్నిగుండాలు తొక్కటంతోపాటు భక్తులు మల్లన్న స్వామికి బోనాలను సమర్పించారు. మల్లన్న కల్యాణోత్సవంలో మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్ ముదిరాజ్, వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.